క్లుప్తంగా

అభివృద్ధి పనులు పూర్తిచేయండి



జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ శ్రీవాణి

హుడాకాంప్లెక్స్: కాలనీల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తిచేయాలని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎల్‌బీనగర్ ఈస్ట్ జోనల్ కమిషనర్ పంకజను శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. సరూర్‌నగర్ డివిజన్‌లో మంజూరైన రోడ్లు, కమ్యూనిటీహాళ్లు, వర్షపునీటి నాలా పనులను పూర్తి చేయాలని, పలు ప్రదేశాల్లో నూతన రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు.

శివగంగ ఆలయంలో ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ అల్లె కుమార్ తదితరులు పల్గొన్నారు.

నీట్ పరీక్ష నిర్వహణలో కేంద్రం విఫలం


నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

మహేశ్వరం: నీట్ పరీక్ష నిర్వహణలో ఎన్‌డీఏ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఈశ్వర్ ముదిరాజ్ ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రం బీఆర్.అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. నీటి పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లాజర్, అల్లె కుమార్, మురళీధర్ రెడ్డి, నర్సింహ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింహగౌడ్, తిరుపతయ్య యాదవ్, జంగయ్య, నర్సింహ, పరమేశ్, రాములు, సుభాష్, మహేందర్‌రెడ్డి, వెంకటేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఓ మధుసూదనాచారికి సన్మానం

కడ్తాల్: కడ్తాల్ మండల ఎంపీఓ మధుసూదనాచారి..మంచాల మండలానికి బదిలీ అయ్యారు. ఈ నేపథ్యంలో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, స్థానిక నాయకులు.. మధుసూదనాచారిని ఘనంగా సన్మానించారు. గత రెండేళ్లుగా మండలంలో.. పల్లెప్రగతి, తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు, పారిశుధ్య నిర్వాహణ మొదలైన కార్యక్రమాల్లో మధుసూదనాచారి అందించిన సేవలను కొనియాడారు. భవిష్యత్‌లో ఆయన ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుజాత, పంచాయతీ కార్యదర్శులు శ్రీహరి, రాఘవేందర్, రాజునాయక్, హరీష్‌రెడ్డి, సత్యం, ప్రసాద్, రాఘవేందర్‌గౌడ్, లాయక్ అలీ, నర్సింహ రాజేందర్‌గౌడ్, నరేశ్, శ్రీను చంద్రయ్య, అశోక్ తదితరులు ఉన్నారు.

సేవాలాల్ ఆశయ సాధనకు కృషి

సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్‌నాయక్

కడ్తాల్: సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడిగా మండల పరిధిలోని నాగిరెడ్డిగూడ తండాకు చెందిన జర్పుల శంకర్‌నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సేవాలాల్ సేన సన్నాహక సమావేశంలో.. ఆ సంఘం వ్యవస్థాపక, జాతీయ అధ్యక్షుడు భూక్య సంజీవ్‌నాయక్ చేతుల మీదుగా శంకర్‌నాయక్ నియామకపత్రం అందుకున్నారు. శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన సేవాలాల్ సేన రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.


మీర్‌పేట: టీకేఆర్ కళాశాలలో యోగాసనాలు వేస్తున్న తీగల కృష్ణారెడ్డి


కందుకూరులో యోగా చేయిస్తున్న టీచర్లు

ఘనంగా యోగా దినోత్సవం

ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులకు యోగాసనాలు నేర్పించారు. రాజకీయ నాయకులు, అధికారులు పాల్గొని యోగా చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నిత్యం యోగా చేస్తే ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు. విక్టోరియా మెమోరియల్ హోం రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన యోగా కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి జి కళావతి పాల్గొన్నారు.


హుడాకాంప్లెక్స్: వీఎంహోంలో ఆసనాలు వేస్తున్న విద్యార్థులు


మౌంట్ కార్మెల్ స్కూల్లో యోగా చేస్తున్న విద్యార్థులు



మహేశ్వరం: మన్సాన్‌పల్లి చౌరస్తాలో ఆసనాలు వేస్తున్న బీజేపీ అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్


మహేశ్వరం: ఆసనాలు వేస్తున్న నాయకులు


కందుకూరు: యోగా చేయిస్తున్న మాజీ సర్పంచ్ పర్వతాలు యాదవ్

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా నాయక్

ఇన్‌చార్జి ఎంపీపీ సునీతా నాయక్

మహేశ్వరం: మండల పరిధిలోని ప్రతి గ్రామం, తండాలో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని మండల ఇన్‌చార్జి ఎంపీపీ ఆర్.సునీతా నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కేసీ తండాలో రూ.4.50 లక్షల మండల నిధులతో అంగన్‌వాడీ, డ్వాక్రా భవనాలకు ప్రహరీల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఆమె అధికారులతో కలిసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. డ్వాక్రా భవనం, అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలతో పాటు పాఠశాల భవనాలను మండల నిధులతో చేపడుతున్నామన్నారు. గ్రామాల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణం, ప్రతి ఇంటికి తాగునీరు, విద్యుత్ దీపాలకు ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ షబానా, కాంగ్రెస్ నాయకులు అంధ్యా నాయక్, భద్రునాయక్, లక్ష్మణ్ నాయక్, కేసీ తండావాసులు రవీందర్, రాము నాయక్, రాంచందర్, రెడ్యా, శంకర్ నాయక్, రాము నాయక్, రాజునాయక్, రవి, చంద్రియ, పంచాయతీ కార్యదర్శి మనోజ్, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి పలువురు పాల్గొన్నారు.

సిబ్బందికి యూనిఫాంల పంపిణీ

సాక్షి ఎఫెక్ట్..

మీర్‌పేట: ఈ నెల 18వ తేదీన 'సాక్షి'లో ప్రచురితమైన 'పంపిణీకి ముహూర్తమెప్పుడు' అనే కథనానికి మీర్‌పేట కార్పొరేషన్ అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు ఎట్టకేలకు స్పందించారు. సంవత్సరం క్రితమే యూనిఫాంలు కుట్టించిన అధికారులు మాత్రం సిబ్బందికి అందజేయలేదు. ఈ విషయం గురించి సాక్షిలో వచ్చిన కథనానికి స్పందించి అధికారులు శుక్రవారం కార్మికులకు యూనిఫాంలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మేయర్ ఎం.దుర్గాదీప్‌లాల్ చౌహాన్ ముఖ్య అతిథిగా హాజరై కార్మికులకు నూతన యూనిఫాంలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్‌లు అర్కల భూపాల్‌రెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి, కమిషనర్ చంద్రశేఖర్, ఆర్‌ఓ అంజన్‌రెడ్డి, ఏఈ శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమేష్, నర్సింహ పాల్గొన్నారు.


మున్సిపల్ కార్మికులకు యూనిఫాంలు పంపిణీ చేస్తున్న మేయర్ దుర్గా

అంగన్‌వాడీల సేవలు అభినందనీయం

యాచారం: చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యం కోసం అంగన్‌వాడీ కేంద్రాల టీచర్లు చేస్తున్న కృషి అభినందనీయమని ఎంపీపీ కొప్పు సుకన్య పేర్కొన్నారు. యాచారం మండల కేంద్రంలో శుక్రవారం అంగన్‌వాడీ టీచర్లకు ప్రీ ప్రైమరీ బుక్స్‌ను ఆమె పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ... అంగన్‌వాడీ స్థాయిలోనే చిన్నారులకు ఆట, పాటల ద్వారా విద్య నేర్పించడం సంతోషకరమని అన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రీ, ప్రైమరీపై బుక్స్ పంపిణీ చేస్తున్నాయన్నారు. అంగన్‌వాడీల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జంగమ్మ, ఇబ్రహీంపట్నం ఐసీడీఎస్ సీడీపీఓ శాంతిశ్రీ, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.


పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సుకన్య

'గురునానక్'లో రక్తదాన శిబిరం

ఇబ్రహీంపట్నం: మహావీర్ చక్ర అవార్డు గ్రహీత, కార్గిల్ యుద్ధంలో ప్రాణాలు అర్పించిన వీర సైనికుడు మేజర్ పద్మపాణి ఆచార్య జయంతిని శుక్రవారం గురునానక్ విద్యాసంస్థల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో గురునానక్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ గగన్ దీప్‌సింగ్ కోహ్లీతో పాటు దాదాపు 600 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఐఏఎస్ అధికారి అజయ్‌మిశ్రా మాట్లాడుతూ.. తలసీమియా, రోడ్డు ప్రమాద బాధితులు, ఇతర వ్యాధులు, రక్తలేమితో బాధపడుతున్న రోగులకు ఈ శిబిరం ద్వారా సేకరించిన రక్త యూనిట్లను అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రిపబ్లిక్ ఆఫ్ ఖజకిస్థాన్ హానరరీ కౌన్సిల్ నవాబ్ మీర్ నాసిర్ అలీఖాన్, అపోలో హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ ఆశిష్ చౌహాన్, రెడ్‌క్రాస్ సొసైటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన బండి జయమ్మ, పోతగళ్ల పద్మ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబాలను రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఇరువురి కుటుంబాలకు రూ.10వేలు అందజేశారు. అదే విధంగా అనారోగ్యంతో బాధపడుతున్న అనసూయకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3వేలు ఆర్థిక సాయం అందించారు. నాయకులు లాయక్ అలీ, నర్సింహ, రామచంద్రయ్య, వెంకటేశ్, మహేశ్, అంజి, సురేశ్, శ్రీను, జంగయ్య, పెంటయ్య, కరుణాకర్, భాస్కర్ ఉన్నారు.

రైతు సేవా సహకార సంఘం..

అబ్దుల్లాపూర్‌మెట్: బాటసింగారం రైతు సేవా సహకార సంఘం సభ్యుడు, కుత్బుల్లాపూర్ గ్రామానికి చెందిన ముద్దం నర్సింహ 2019 ఏడాదిలో మృతిచెందగా.. సహకార సంఘం తరఫున అందించే రూ.15వేల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం సంఘం చైర్మన్ భరత్‌కుమార్.. మృతుడి భార్య ముద్దం నర్సమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాములు, అకౌంటెంట్ రాకేష్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉప్పల ట్రస్టు ఆధ్వర్యంలో..

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లికి చెందిన అడివయ్య (61), కృష్ణయ్య (58) అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందారు. ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ బాధిత కుటుంబాలను పరామర్శించి ట్రస్టు సభ్యుడు అశోక్‌గౌడ్‌చే రూ. 6000 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో.. కృష్ణయ్య, అశోక్ గౌడ్, శంకర్, సుజన్, రాజశేఖర్, మల్లయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టండి


ఏఈకి వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మున్సిపల్ ఏఈకి కాంగ్రెస్ నేతల వినతి

హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత బాలకిషన్, డివిజన్ అధ్యక్షుడు శంకర్ యాదవ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ ఏఈ శ్రీనివాస్‌కు వారు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించిందని.. శానిటేషన్, మలేరియా అధికారులు ఎలాంటి పనులు చేపట్టడం లేదన్నారు. భగత్‌సింగ్ నగర్ కమ్యూనిటీ హాల్, మహిళా భవన్, శంకర్‌నగర్ కమ్యూనిటీ హాల్, శివాలయం వద్ద మహిళా భవన్ మొదటి అంతస్తుకు సంబంధించి పనులకు నిధులు మంజూరై రెండేళ్లు గడుస్తున్నా ఎలాంటి కదలిక లేదన్నారు. అలాగే డివిజన్ పరిధిలో రోడ్లపై గుంతలు ఏర్పడి స్థానికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రిజర్వాయర్ల పనులను ప్రారంభించండి


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

ఎమ్మెల్యే సబితారెడ్డి

మీర్‌పేట: రిజర్వాయర్ల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే సబితారెడ్డి జలమండలి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మీర్‌పేటలోని క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. నీటి ఎద్దడిని నివారించేందుకు గాను గత బీఆర్ఎస్ ప్రభుత్వం మీర్‌పేట, బడంగ్‌పేట కార్పొరేషన్లతో పాటు జల్‌పల్లి, తుక్కుగూడ మున్సిపాలిటీల్లో రూ.107 కోట్ల నిధులు కేటాయించి రిజర్వాయర్ల నిర్మాణ పనులను ప్రారంభించదన్నారు. దీంతో పాటు కొత్తగా మరో 13 రిజర్వాయర్ల నిర్మాణానికి రూ.207 కోట్లు మంజూరు చేయగా, ఎన్నికల కోడ్ వల్ల ఆలస్యం జరిగిందని తెలిపారు. రిజర్వాయర్ల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి కొత్త పైపులైన్‌లు వేయాలన్నారు. అదే విధంగా కుర్మల్‌గూడ జేఎన్ఎన్‌యూఆర్ఎంలోని 4వేల కుటుంబాలకు వీలైనంత తొందరగా తాగునీటిని సరఫరా చేపట్టాలని జలమండలి ఎండీకి విజ్ఞప్తి చేశారు. అనంతరం సిర్లాహిల్స్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, స్కూల్‌ను సందర్శించి కళాశాలకు నూతన భవనం అప్పగించే వరకు కొన్ని రోజులు పాఠశాలను ఒంటిపూట వరకు కొనసాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడానని రెండ్రోజుల్లో భవనం ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మేయర్ దుర్గ, జలమండలి జీఎం శ్రీనివాస్‌రెడ్డి, అధికారులు గోవిందుగౌడ్, హరీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కిడ్నాప్ కథ సుఖాంతం

- నిందితుడికి రిమాండ్
- డబ్బుల కోసం బాలుడిని అపహరించిన సమీప బంధువు


సాయిని క్షేమంగా రక్షించిన పోలీస్

పహాడీషరీఫ్: డబ్బుల కోసం ఆరేళ్ల బాలుడిని కిడ్నాప్ చేసిన నిందితుడిని పహాడీషరీఫ్ పోలీసులు అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. మహేశ్వరం డీసీపీ డి.సునీతారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. జల్‌పల్లి శ్రీరాం కాలనీకి చెందిన ఏదుల తిరుపతమ్మ, సాయికుమార్ దంపతుల కుమారుడు సాయి అలియాస్ చిన్ను(6) ఈ నెల 19న సాయంత్రం 7 గంటలకు ఇంటి ఎదుట ఆడుకుంటూ అదృశ్యమయ్యాడు. ఎవరో కిడ్నాప్ చేసి ఉంటారని తిరుపతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదనపు డీసీపీ బి.వి.సత్యనారాయణ, ఏసీపీ లక్ష్మీకాంత రెడ్డి, పహాడీషరీఫ్ ఇన్‌స్పెక్టర్ పి.గురువారెడ్డి, ఎస్సై డి.శ్రీనుల పర్యవేక్షణలో నాలుగు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారు. జల్‌పల్లి పార్థివాడలోని చెట్ల పొదల్లో బాలుడిని దాచినట్లు ఎట్టకేలకు గుర్తించారు. తిరుపతమ్మ ఇంటి సమీపంలోనే ఉండే దూరపు బంధువైన ఉత్తరప్రదేశ్‌కు చెందిన అర్జున్ కుమార్ వెర్మ(20) డబ్బులు డిమాండ్ చేసేందుకే కిడ్నాప్‌కు పాల్పడినట్లు పోలీసులు తేల్చారు. 24 గంటల్లోనే బాలుడిని క్షేమంగా తల్లి చెంతకు చేర్చిన పహాడీషరీఫ్ పోలీసులను డీసీపీ అభినందించారు. ఇంటి ముందు ఆడుకుంటున్న చిన్నారుల పట్ల తల్లిదండ్రులు ఓ కన్నేసి ఉంచాలని ఆమె సూచించారు.

పక్షం రోజుల క్రితమే నగరానికి వచ్చి

యూపీకి చెందిన నిందితుడు అర్జున్ కుమార్ వెర్మ ఈ నెల 5న జీవనోపాధి నిమిత్తం నగరానికి వచ్చి, జల్‌పల్లి శ్రీరాం కాలనీలో ఉండే దగ్గరి బంధువు బర్మా ప్రేం కుమార్ ఇంట్లో రెండు రోజులు ఉంటానంటూ దిగిపోయాడు. ఏదైనా పని చూపాలని కోరడంతో అర్జున్‌ను గచ్చిబౌలిలోని డీ మార్ట్‌లో స్వీపర్‌గా పనిలో పెట్టించాడు. అక్కడ పని నచ్చని అర్జున్ ఐదు రోజుల తర్వాత మానేశాడు. ఖర్చులకు డబ్బులు లేకపోవడంతో వక్రమార్గంలో సంపాదించాలని భావించాడు. ఇందులో భాగంగానే ప్రేం కుమార్ ఇంటి పక్కనే ఉండే అతని మరదలి కుమారుడిని కిడ్నాప్ చేసి డబ్బులు డిమాండ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. ఇందులో భాగంగానే ఈ నెల 19న సాయంత్రం ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడిని కిడ్నాప్ చేసి జల్‌పల్లి ఊరుబయట ఉన్న శ్మశాన వాటిక పొదల్లో దాచాడు. చివరకు పోలీసులకు చిక్కి కటకటాలపాలయ్యాడు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

మంచాల: రియల్ ఇండియా మినిస్ట్రీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆరుట్లలో ఎంపీపీఎస్ ఆరుట్ల, హరిజనవాడ ఆరుట్ల-1, 2 పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం నోటు పుస్తకాలు మరియు పెన్సిల్స్ అందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. రియల్ ఇండియా మినిస్ట్రీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ జయకుమార్, సుజాతారాణి, సామెల్, కిషన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ బాబు, జమీర్, జగదీశ్వరి ఉపాధ్యాయులు, భాషయ్య, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.